


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 08-08-2023 సంపుటి : 04 సంచిక : 299 పేజీలు : 8 వెల : రూ 3-00

## కోసిగి మండల ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆవుల నాగమ్మ మృతి...



కోసిగి, ఆగస్టు 07 (విభారె న్యూస్) కోసిగి మండల ఉపాధ్యక్షురాలు ( వైస్ యంపీపీ) శ్రీమతి ఆవుల నాగమ్మ (70) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈమె ప్రస్తుతం వైకాపా తరపున సజ్జలగుడ్డం యంపీటీసిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మండల ఉపాధ్యక్షురాలు పదవిని అలంకరించారు. నాగమ్మకు ముగ్గురు కుమారులు,కుమార్తె సంతానం. కుమారుడు దుద్ది రామలింగ గ్రామంలో పార్టీ తరపున క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. నాగమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగి రెడ్డి,వై ధరణీ రెడ్డి,పి మురళీ మోహన్ రెడ్డిలు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్డియస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయాలి- సిపిఐ

నందవరం ఆగస్టు 7 విభారె న్యూస్:-దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన గౌడ్ పార్టీ నందవరం మండలం కార్యదర్శి గిడ్డయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నందవరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ నిర్మాణం పూర్తి అయితే నాలుగు టీఎంసీల నీరు , 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, మంత్రాలయం ఎమ్మిగనూరు కోడుమూరు నియోజకవర్గాలలో వలసలు ఉండవన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి రూ 1985.42 కోట్లు అంచనా వ్యయంతో నాగార్జున కన్స్ట్రక్షన్ సంస్థకు అప్పగించడం జరిగిందని , సంస్థ రూ 13 కోట్ల వ్యయంతో పనులు జరగడం జరిగిందని , ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి అన్నారు. కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ కర్నూలు ,మంత్రాలయం రైల్వే లైన్ కొరకు కృషి చేయలేదన్నారు. సమస్యల సాధనకై దశలవారీగా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ నిత్యానంద రాజుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ తోనే అభివృద్ధి సాధ్యం

### సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ : రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని 6 వ సచివాలయం 10 వ వార్డ్ లోని టీచర్స్ కాలనీ, విజయపురివిధి, జమున వీధి, చింతకుంట్ల గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని విధులలో పర్యటిస్తూ ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు గడపగడపకు ఎమ్మెల్యే గంగుల నానికి నీరాజనాలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ల లాంటివని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కూడా వైకాపాకే పటం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, బద్రి భాస్కర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## చేనేతకు ఇది స్వర్ణయుగం: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం జగన్



గుంటూరు: ఆగష్టు 7వ తేదీ.. ఇవాళ జాతీయ చేనేత దినోత్సవం. ఈ సందర్భంగా.. చేనేత మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు."చేనేత మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నా పాదయాత్రలో వాగ్దానం చేసినట్లుగా.. వైయస్‌ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రారంభించాం. నేత కార్మికులకు సంవత్సరానికి రూ. 24,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. చేనేత కార్మికులను ఉద్ధరించాలనే మా నిబద్ధత.. రాష్ట్రంలో చేనేతకు స్వర్ణయుగాన్ని తెచ్చింది. నేతన్నలకు గత వైభవాన్ని పునరుజ్జీవింపజేస్తున్నాము. వారికి సుసంపన్నమైన భవిష్యత్తును అందిస్తున్నాం

## తితిదే ప్రత్యేక ఆహ్వానితుల నియామకంపై హైకోర్టులో విచారణ వాయిదా



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితుల నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ నియామకాలకు వీలు కల్పిస్తూ ఏపీ దేవాదాయ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తెచ్చిన సంగతి తెలిసిందే. బోర్డులో భారీగా ప్రత్యేక ఆహ్వానితులను నియమించటం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది వై. బాలాజీ వాదనలు వినిపించారు. గతంలో ప్రత్యేక ఆహ్వానితుల నియామకంపై న్యాయస్థానం స్టే విధించిందని.. దీంతో నియామకానికి చట్టబద్ధత కల్పించేందుకే దేవాదాయశాఖ చట్టాన్ని సవరించారన్నారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు, నేటి తితిదే బోర్డు సమావేశాలకు హాజరయ్యేందుకు అనుమతించాలని కోరుతూ పలువురు ప్రత్యేక ఆహ్వానితులు వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది.

## పాలకుల నిర్వాకంతో పోలవరం 2004 నుంచి 2 సార్లు బలైంది: చంద్రబాబు

పట్టిసీమ: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్వాకం వల్లే పోలవరం పదేళ్లు ఆలస్యమైందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రాష్ట్రానికి వరమైన పోలవరం ప్రాజెక్టు..2004 నుంచి పాలకుల నిర్వాకం వల్ల రెండు సార్లు బలైందని ధ్వజమెత్తారు. పట్టిసీమ వద్ద ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2004లో పోలవరానికి టెండర్లు మధుకాన్, శీనయ్య సంస్థలకు దక్కితే కక్ష సాధింపు చర్యలతో పనులు రద్దు చేశారని ఆరోపించారు. హెడ్ వర్క్స్‌ను నిర్లక్ష్యం చేసి కమీషన్ల కోసం కాలువ పనులపై దృష్టి పెట్టారని దుయ్యబట్టారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5 శాతం పనులు మాత్రమే జరిగాయని విమర్శించారు. రైతులకు పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో వివాదాలూ పరిష్కారం కాలేదన్నారు."ఐఐటీహెచ్ నివేదిక మేరకు వైకాపా వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. పోలవరం ఆపేందుకు గతంలో జగన్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. కేంద్రం ఆమోదించకుండా దిల్లీలో జగన్ లాబీయింగ్ చేశారు. అబద్ధాలతో పోలవరం మీద పుస్తకాలు ప్రచురించారు. జగన్ వచ్చాక కమీషన్ల కోసం గుత్తేదారులను మార్చారు. గుత్తేదారును మార్చేందుకు జగన్ బంధువుతో విచారణ చేయించారు. ప్రాజెక్టు నిర్మాణంలో మా హయాంలో అవినీతి లేదని కేంద్రం చెప్పింది. 2020లో వచ్చిన 22 లక్షల క్యూసెక్కుల వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. కాఫర్ డ్యామ్ గ్యాప్‌లు పూర్తి చేయకే ఈసీఆర్ఎఫ్ డ్యామ్ వద్దకు నీరు వెళ్లింది. జగన్ వచ్చాక ఏడాదిన్నరపాటు ప్రధాన డ్యామ్ దగ్గర పనులు చేయలేదు" అని చంద్రబాబు విమర్శించారు.



## పుంగనూరు ఘటనకు కారకుడు చంద్రబాబే



### ఆళ్లగడ్డ అభివృద్ధికి కట్టుబడి ఉన్నది మేమే ఎమ్మెల్యే గంగుల నానివిలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ :- పుంగనూరులో ఈనెల 4న జరిగిన ఘటన కు కారకుడు చంద్రబాబే నని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని విమర్శించారు. తెదేపా అధినేత చంద్రబాబు సీమ ప్రాజెక్టు సందర్శన హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే గంగుల నాని అభివర్ణించారు. తన 14 సంవత్సరాల పాలనలో ఏ రోజైనా రాయలసీమకు న్యాయం చేశారా అని ఆయన ప్రశ్నించారు. సీమకు సంబంధించిన ప్రాజెక్టులలో పూర్తిస్థాయిగా నీళ్లు మీ పాలనలో ఏనాడైనా ఇచ్చారా అని ఆయన ఎద్దేవా చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సీమకు నీరు అందివ్వాలన్న ఆలోచన చేస్తే మీ పార్టీకి చెందిన దేవినేని ఉమా రాయలసీమకు నీళ్లు ఇవ్వకూడదని విజయవాడలో దీక్ష చేసినది నిజం కాదా అని ఆయన అన్నారు. సీమ కు నీళ్లు ఇవ్వకూడదన్న దురాలోచన తో ఉన్న దేవినేని ఉమను 2014లో ఇరిగేషన్ మినిస్టర్ గా నియమించింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీ హయాంలో సీమలో ఉన్న రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపకుండా సముద్రంలోకి నీటిని వదిలేసింది నిజం కాదా అని అన్నారు. సీమకు మొక్కుబడిగా నీళు ఇచ్చి అన్యాయం చేసింది. క్రాప్ హాలిడే ప్రకటించింది కదా అని అన్నారు. పుంగనూరు బైపాస్ లో వెళ్లాలన్న పోలీసుల ఆంక్షలను ఉల్లంఘించి తెదేపా కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు జరిగేలా ఘరణకు కారకులు మీరేనని గంగుల నాని ఆరోపించారు. ఏదో విధంగా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇక ఆళ్లగడ్డ అభివృద్ధికి వస్తే ఆళ్లగడ్డ అభివృద్ధికి కట్టుబడింది మేమేనన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఉనికి కోసం అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆళ్లగడ్డకు వచ్చిన సందర్భంగా ఆళ్లగడ్డ అభివృద్ధికి 100 కోట్ల నిధులు మంజూరు చేశారని ఒక పద్ధతి ప్రకారం నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఆళ్లగడ్డలోని ప్రతి సచివాలయానికి 50 లక్షలు మంజూరు చేశారన్నారు. తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ చానల్ల గురించి మాట్లాడుతున్న మీరు మీ హయాంలో ఏమి చేశారన్నారు. మేము వచ్చాక తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ చానల్లపై దృష్టి పెట్టామన్నారు. వ్యవసాయాన్ని దండగ చేసింది టిడిపి వారేననీ, వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసిందన్నారు. దోచుకున్నది ఎవరో ప్రజలకు తెలుసని, అబద్ధాలతో అధికారంలోకి రామని వారు గుర్తు చేసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎవరికి మద్దతు పలుకుతారనేవి ప్రజాక్షేత్రంలో ప్రజలే నిర్ణయిస్తారని గంగుల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటాడు మాజీ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, న్యాయవాది అశ్వర్థరెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్ద కందుకూరు సర్పంచ్ ఎన్నికకు నోటిఫికేషన్10 వరకు నామినేషన్ల స్వీకరణ

### 19న ఎన్నికల పోలింగ్

ఆళ్లగడ్డ ఆగస్టు 07 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ మండల పరిధిలోని పెద్ద కందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి, ఎస్ లింగం దిన్నె తొమ్మిదవ వార్డ్ మెంబర్ కు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆళ్లగడ్డ మండల ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ పెద్ద కందుకూరులో



సర్పంచ్ కొలిమి దాదా పీర్ రాజీనామా చేయటంతో ఉపసర్పంచి ఆర్ల నాగమ్మ ఇన్చార్జి సర్పంచ్ గా కొనసాగిందన్నారు. అయితే ఈనెల ఎనిమిదో తేదీ పెద్ద కందుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని వారు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ చివరి తేదీ పదో తారీకు వరకు ఉంటుందన్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఉపసంహరించుకునేందుకు 14వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఈనెల 19వ తేదీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని ఎస్ లింగందిన్నె గ్రామంలో తొమ్మిదవ వార్డ్ మెంబర్ చనిపోవడంతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. వార్డ్ మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థులకు నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందన్నారు.




పై ఫోటోలో ఉన్న వృద్ధురాలు శికురువ. మునెమ్మ చి/ా కురవ. జగ్గావ్వరి కర్నూలు జిల్లా, పెద్దకడబూరు మండల పరిధిలోని,చిన్నతుంబలం గ్రామానికి చెందిన వ్యక్తి,ఈమె నిన్న అనగా ఆదివారం ఉదయం నుండి కనబడుటలేదు,అందులో భాగంగా ఈమెకు మతిస్థిమితం కూడా అంతంత మాత్రమే, కావునా ఆమె ఇప్పటివరకు ఎక్కడ ఉందో,కూడా తెలియని పరిస్థితి! మరియు ఆమె కుటుంబ సభ్యులు ఆమె కోసం గ్రామంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మీ పరిసర ప్రాంతాల్లో పై ఫోటోలో ఉన్న వ్యక్తి కనబడితే కింది నెంబర్లకు సంప్రదించండి.... కనపడలేనట్లయితే మీ యొక్క వాట్సాప్ గ్రూపులో షేర్ చేయండి.?9963825153 9908886684 9642828806

# సంపాదకీయం

మంగళవారం 08-08-2023

## ధరల నియంత్రించలేరా....

దేశంలో రోజు రోజుకు నిత్యావసర ధరలతో పాటు టమాటాలు, మిర్చి ధరలు అమాంతంగా పెరిగి సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి.ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజురోజుకు మార్కెట్లో కూరగాయల రేట్లు సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొన్నది. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడు పూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువు ధర రోజురోజుకు విపరీతంగా పెరగడంతో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో నిరుపేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. కనీసం నెలకు సరిపడా కూరగాయలతో పాటు నిత్యావసర వస్తువులు కొనాలంటే సుమారు రెండు వేల రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు తీసుకెళ్తే ఒక్క పైసా కూడా మళ్లీ మిగలడం లేదు. సామాన్య ప్రజలు కూలి పని ద్వారా సంపాదించిన రోజు వారి మొత్తం సంపాదన ఇంటి ఖర్చులకే సరిపోతోంది. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచని స్థితిలో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉన్నారు. ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజు ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యావసర, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతుండటంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ చేసి ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించిన ఆ దిశగా అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారాయి.దేశంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు వాడే టమాట ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రతిరోజు కిలోకు 150 రూపాయల నుండి 200 రూపాయల వరకు ధర పలుకుతోంది. ఇక మిర్చి అయితే కొనలేక వెనుదిరుగుతున్నారు. నిత్యావసర వస్తువులైన మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఉన్నది. దేశంలో సుమారు 27% మంది సామాన్య పేద ప్రజలు పప్పు వాడకం మానేశారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. కానీ కేంద్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల వ్యూహాల్లో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి.దేశవ్యాప్తంగా జూలై నెలలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటికీ, సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూమంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలుపుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహార ధాన్యాల భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వెయ్యవచ్చు. జీఎస్టీ నెలకు లక్ష యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాట బాటలో పయనించినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదని గ్రహించాలి. కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి.ఇక డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్ నిత్యావసర ధరలతో సై సై అంటున్నాయి. నిత్యావసర ధరలతో పాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాడ్పుల దెబ్బ తగిలినా కోలుకోవచ్చు.. కానీ కూరగాయల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేం అని ప్రజలు గ్రహిస్తున్నారు.ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమే కాక సహకార సంఘాల ద్వారా, ప్రభుత్వ ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై ఆధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్లోకి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు ... ఈ ధరలకు పెద్ద తేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో, కిరాణం షాపు ముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.

## స్పందనలో వచ్చిన ఫిర్యాదులనువిచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ .

స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు .

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి ,

పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.







కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 7 విభారే న్యూస్‌జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) పొలం అమ్ముతామని చెప్పి కొందరు వ్యక్తులు డబ్బులు తీసుకొని మోసం చేశారని కల్లూరు, చింతలముని నగర్ కు చెందిన శ్రీహరి ఫిర్యాదు చేశారు. 2) నా కుమారుడి పెళ్ళి కొరకు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నాము. అయితే డబ్బులు కట్టిన తర్వాత బంగారం తిరిగి ఇవ్వకుండా బ్యాంకు వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓర్వకల్లు కు చెందిన నూర్ అహమ్మద్ ఫిర్యాదు చేశారు. 3) పెద్ద కుమారుడు , కోడలు కలిసి వృద్ధ్యాపంలో ఉన్న తల్లిదండ్రులైన మమ్మల్ని ఇంటి నుండి వెళ్ళగొట్టాలని వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు, చిదంబరావు వీధికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. 4) నాకు చెందిన 30 సెంట్ల భూమిని ఒక వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం , నగర డోణ గ్రామానికి చెందిన గొల్ల రామకృష్ణ ఫిర్యాదు చేశారు. 5) ఒక వ్యక్తి మమ్మల్ని నమ్మించి చాలా సంవత్సరాల నుండి చీటీల పేరుతో డబ్బులు కట్టించుకుని తిరిగి డబ్బులు ఇవ్వకుండా ఐపి పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని కర్నూలు చిత్తారి వీధికి చెందిన శ్రీదేవి ఫిర్యాదు చేశారు. 6) నా పొలంలోని కొంత భాగాన్ని ఒక వ్యక్తి తన పేరిట ఆన్ లైన్ లో ఎక్కించుకున్నారని చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం , నగర డోణ గ్రామానికి చెందిన ఉప్పరి రామన్న ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

## కలెక్టర్ - స్పందన కు 218 ఫిర్యాదులు

---జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు , 07 విభారె న్యూస్ :-జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించి మళ్లీ రీఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించి పరిశీలించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభించని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు1)నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ కాపురస్తురాలు రాణేమ్మ గత 10 సంవత్సరాల నుండి సర్వే నంబర్ 345/o2 లో 1.50 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని... కానీ ఇంత వరకు ఆ భూమికి “డీ పట్టా” ఇవ్వలేదని... సంబంధిత భూమిని నా పేరు మీద డీ పట్టా ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరు గారికి దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలోని ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్డ్ భూములలో 32 మంది రైతులు గత 20 సంవత్సరాల నుండి భూములు సాగు చేసుకుంటున్నామని... మాకు ఢీ పట్టాలు, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. 3)నందికొట్కూరు కాపురస్తురాలు మల్లేపోగు వసుందరమ్మ తనకు 2021 వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా మార్కాపురం కు చెందిన చిలుకా సోలమన్ రాజు నందికొట్కూరు లోని ఏబిఎం ఎయిడెడ్ పాఠశాలలో ఎయిడెడ్ టీచర్ పోస్ట్ ఇప్పిస్తానని నమ్మించి 3 లక్షల రూపాయలు తీసుకొని ఇంతవరకు డబ్బు తిరిగి ఇవ్వడం లేదని మాకు డబ్బును తిరిగి ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 218 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమాలపైఅతిన స్కూల్ నందు అవగాహన కార్యక్రమం



కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 7 విభారే న్యూస్‌కర్నూల్ ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం ,కర్నూల్ బృందావన ఇంజనీరింగ్ కాలేజ్ చిన్నటేకూరు లోస్టూడెంట్స్ కు ట్రాఫిక్ నియమాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం మాట్లాడుతూ పిల్లలకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం చేసి లైసెన్స్ లేని విద్యార్థులకు వాహనాలు నడపరాదని ఏదైనా యాక్సిడెంట్ చేస్తే o1, ముద్దాయిగా పోలీస్ కేసులో ఇరుకుంటారని పోలీస్ కేసులలో ఉన్న స్టూడెంట్స్కు ఎలాంటి గవర్నమెంట్ ఉద్యోగాలు రావని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, పాటిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించవలసినదిగా స్టూడెంట్స్కు తెలియజేశారు ,స్నేక్ డ్రైవింగ్ ,రాంగ్ రూటు, సెల్ ఫోన్ డ్రైవింగ్ , ట్రిబుల్ రైడింగ్ మరియు అతివేగంగా వాహనాలను నడపడం చేయకూడదని, ఇన్సూరెన్స్ లేని ఎలాంటి వాహనాలు కూడా నడపరాదని , హేలిమెంట్ ధరించి వాహనంలో నడపాలని , పాద చారులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు క్రాస్ చేయకూడదని జీబ్రా లైన్స్ దగ్గరే రోడ్స్ క్రాస్ చేయాలి అని, ఎలా బడితే అలా వానాలను రోడ్లపై పార్కింగ్ చేయరాదని పార్కింగ్ ప్లేస్ లుల్ల మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయవలెనని, తెలియజేశారు లైసెన్స్ లేని స్టూడెంట్స్కు తల్లిదండ్రులు కూడా వాహనాలు నడపడానికి, ఇవ్వకూడదని ఒకవేళ లైసెన్స్ లేని వ్యక్తులకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారు ఆక్సిడెంట్స్ చేస్తే తల్లిదండ్రులు కూడా ముద్దాయిలు అవుతారని తెలియజేశారు. అలాగే కాలమమ స్కూల్ లో లైసెన్స్ లేని స్టూడెంట్స్కు వాహనాలు నడపటానికి అనుమతి ఇవ్వకూడదని స్టూడెంట్స్ కి స్కూల్ లో అలోవ్ చేయొద్దని హెడ్మాస్టర్ మరియు టీచర్స్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం మరియు స్కూల్ సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి.

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ :-ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో జూలై 15న మహానంది గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష ప్రభుత్వ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ మధుపై వైసిపి నాయకులు దాడిపై న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్, జిల్లా గౌరవ సలహాదారులు మారం జనార్దన్ రెడ్డి, కనకరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాషలు. అనుముల శ్రీనివాసులు , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, కార్యదర్శులు ప్రదీప్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు. బాధిత రిపోర్టర్ కు అండగా ఉన్న మరొక జర్నలిస్ట్ మధుపై కౌంటర్ గా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని, జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉల్చాల గ్రామానికి శాశ్వత బ్రిడ్జి నిర్మించండి:- బిజెపినాయకులు.


కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 7 విభారే న్యూస్‌కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కర్నూలు రూరల్ మండలం ఉల్చాల గ్రామం ఉల్చాల గ్రామాన్ని కర్నూలు నగరాన్ని అనుసంధానం చేసే బ్రిడ్జి నాలుగు రోజుల క్రితం కూలిపోవడంతో ఈరోజు భారతీయ జనతా పార్టీ కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న అధ్వర్యంలో నేలమట్టమైన బ్రిడ్జిని పరిశీలించమైనది ఈసందర్భంగా బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ మొన్న బ్రిడ్జి కూలినవెంటనే సంబంధిత అధికారులకు విషయాన్ని చేరవేసి వెంటనే తక్షణ చర్యలు మొదలు పెట్టాలని కోరడంతో నేడు తాత్కాలిక పనులు మొదలు పెట్టడంతో అధికారులకు ధన్యవాదములు అయితే మాకు కావలసింది కంటితుడుపు చర్యలు కాదు శాస్విత బ్రిడ్జి నిర్మాణం కావాలి అదికూడ ఎత్తు, వెడల్పు పెంచి భవిష్యత్ అవసరాలను ద్రుష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలి లేని పక్షం బిజెపి ప్రజఉద్యమం చేపడుతమన్నారు. ఈకార్యక్రమంలో కోడుమూరు బిజెపి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వేల్పులగోపాల్ ఓబిసి మోర్చ రాయలసీమ ఇంచార్జి మురలీనాయుడు రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి గీతామాదురి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు మాలతి ఓబిసి మోర్చ జిల్లా కోశాధికారి మహేంద్ర, కర్నూలు నగర అధ్యక్షులు మధు, జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి అనిత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్, జేపీ చర్చలపై రాజకీయ ప్రాధాన్యం

విజయవాడ, ఆగస్టు 7,మాజీ ఐఏఎస్ అధికారి, లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ, ఆంధ్రప్రదేశ్ సీఎం వైస్ జగన్ ఒకే వేదిక మీద కనిపించారు. ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో వీరిద్దరూ పక్క పక్కనే కూర్చొని.. మాట్లాడుకున్నారు. జయప్రకాశ్ నారాయణ వేదికపైకి వచ్చిన సమయంలో లేచి నిలబడిన జగన్.. చేతిని ముందుకు చాపి షేక్ హ్యాండ్ ఇచ్చారు. మంత్రులు కాకాణి, జోగి రమేశ్ మధ్యన జేపీ కూర్చున్నారు. మంత్రి ప్రసంగం సమయంలో జగన్ దగ్గరకు వెళ్లిన జేపీ ఆయనతో మాట్లాడటం ఆసక్తి కలిగించింది. జేపీ మాట్లాడుతుండగా.. జగన్ నవ్వుతూ ఆసక్తిగా విన్నారు. వెళ్లే సమయంలో సీఎం జగన్.. జేపీ దగ్గరకు వెళ్లి ఏదో మాట్లాడారు.సీఎం జగన్‌తో జేపీ వేదిక పంచుకోవడం, జయప్రకాశ్ నారాయణ మాటలను ముఖ్యమంత్రి ఆసక్తిగా వినడం.. రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జయప్రకాశ్ నారాయణ లోక్ సత్తా పార్టీని ఏర్పాటు చేసిన కూకట్‌పల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీడీపీ కార్యకర్తల్లోనూ చాలా మందికి జేపీ అంటే అభిమానం. జగన్ ఎప్పుడూ ఎల్లో మీడియా అని విమర్శించే మీడియా సంస్థలు.. చంద్రబాబు తర్వాత జేపీకి ప్రాధాన్యం ఇచ్చేవి. రాజకీయాలను మార్చేయాలని వచ్చిన జేపీ.. ఆ దిశగా విజయవంతం కాలేకపోయారు. కానీ ఆయన మాత్రం ఇప్పటికీ తన భావాలకే కట్టుబడి ఉన్నారు.జగన్ సర్కారుపై జేపీ గతంలో అభినందించిన సందర్భాలున్నాయి. జగన్ సర్కారు ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని తీసుకొచ్చినప్పుడు.. విద్య, వైద్యం విషయంలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని జయప్రకాశ్ నారాయణ అభినందించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయని అప్పట్లో జేపీ ప్రశంసించారు. ఇప్పుడు ఆయన జగన్‌తో ఒకే వేదిక మీద కనిపించడం, సీఎంతో మాట్లాడటం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. జగన్ సర్కారు చేస్తు?న్న మంచి పనులు నచ్చడం వల్లే జేపీ లాంటి వ్యక్తి కూడా జగన్‌ను కలిశారని వైసీపీ అభిమానులు చెబుతున్నారు.ఇదే సమయంలో టీడీపీకి చెక్ పెట్టడం కోసం జగన్ కొత్త స్కెచ్ వేశారనే ప్రచారం కూడా మొదలైంది. గత లోక్ సభ ఎన్నికల్లో మూడు స్థానాలు మినహా మిగతా చోట్ల వైఎస్సార్సీపీ విజయం సాధించింది. విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం సీట్లను మాత్రం టీడీపీ గెలుపొందింది. దీంతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి విజయవాడ లోక్ సభ స్థానాన్ని గెలుచుకోవడానికి జగన్ కొత్త ప్లాన్ వేశారని.. జయప్రకాశ్ నారాయణను వైఎస్సార్సీపీ తరఫున విజయవాడ ఎంపీగా పోటీ చేయిస్తారనే ప్రచారం మొదలైంది. ఈ ప్రచారం నిజమైతే మాత్రం టీడీపీ ఉలిక్కిపడటం ఖాయమే. ఎందుకంటే.. జేపీకి వ్యక్తిగతంగా మంచి పేరుంది. పైగా ఆయన కృష్ణా జిల్లాకే చెందినవారు, కమ్మ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కూడా.జేపీ విజయవాడ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని గత ఏడాది నుంచే ప్రచారం జరుగుతోంది. కానీ అందుకోసం వైఎస్సార్సీపీలో చేరతారని అనుకోలేం. 2014 ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసి ఓడిన తర్వాత జేపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఒకవేళ జేపీ లోక్ సత్తా తరఫున లేదా ఇండిపెండెంట్‌గా ఎంపీగా పోటీ చేస్తే.. ఆయనకు భారీగా ఓట్లు పడతాయనడంలో సందేహం లేదు. ఇది టీడీపీ ఇబ్బందికరం కాగా.. వైఎస్సార్సీపీకి కలిసొస్తుంది.

# రాజకీయాలకే ఎక్కువ సమయం



గుంటూరు, ఆగస్టు 7, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇంటి మకాం మారిపోతుందా..? పార్ట్ టైమ్ సినిమాలు, ఫుల్ టైమ్ ఏపీ రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారా..? ఇప్పటికే ఏపీ రాజకీయాల్లో వారాహి విజయయాత్ర తర్వాత మరింతగా ఫోకస్ పెట్టాన పవన్ కళ్యాణ్.. ప్రజలకు అందుబాటులో ఉండాలని విజయవాడకు పవన్ షిఫ్ట్ అయ్యారు.. హైద్రాబాద్‌లోని తన నివాసం నుంచి విజయవాడకు మకాం మార్చాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్..ఇప్పటివరకు విజయవాడ, హైదరాబాద్ నగరాలకు తరచుగా వెళ్లి వస్తుండే పవన్.. ఇక నుంచి రాజకీయాల్లో ఫుల్ టైమ్ ఫోకస్ పెట్టడంతో.. కేవలం సినిమా షూటింగ్ లు ఉన్నప్పుడు మాత్రమే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఆ మిగతా సమయంలో ఏపీ ప్రజలకు అందు బాటులో ఉండేలా.. ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి విజయవాడలోనే ఉండేందుకు సిద్దమయ్యాడు. ఇటీవల విడుదలైన బ్రో సినిమా తర్వాత.. పవన్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.హైద్రాబాద్ లో ఉంటూ.. ఏపీలో వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు గుప్పుమనడంతో.. పవన్ కళ్యాణ్ తన నివాసాన్ని మంగళగిరికి మార్చాడు. మంగళగిరి పార్టీ కార్యాలయంలోనే నివాసం ఏర్పాటు చేసుకుని.. అక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు. ప్రస్తుతం తన భార్యాపిల్లలు, విదేశాల్లో ఉన్నారు. మరోవైపు.. మంగళగిరి పార్టీ కార్యాలయం ప్రాంగణంలోనే 5 అంతస్తుల నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. ఆ బిల్డింగ్ ను పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఉపయోగించాలని భావిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలోనే పవన్ కళ్యాణ్ తన ఇంటిని మార్చుకుని.. అక్కడే ఉంటూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇంటి మకాం మారిపోతుందా..? పార్ట్ టైమ్ సినిమాలు, ఫుల్ టైమ్ ఏపీ రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారా..? ఇప్పటికే ఏపీ రాజకీయాల్లో వారాహి విజయయాత్ర తర్వాత మరింతగా ఫోకస్ పెట్టాన పవన్ కళ్యాణ్.. ప్రజలకు అందుబాటులో ఉండాలని విజయవాడకు పవన్ షిఫ్ట్ అయ్యారు.. హైద్రాబాద్‌లోని తన నివాసం నుంచి విజయవాడకు మకాం మార్చాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్..ఇప్పటివరకు విజయవాడ, హైదరాబాద్ నగరాలకు తరచుగా వెళ్లి వస్తుండే పవన్.. ఇక నుంచి రాజకీయాల్లో ఫుల్ టైమ్ ఫోకస్

పెట్టడంతో.. కేవలం సినిమా షూటింగ్ లు ఉన్నప్పుడు మాత్రమే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఆ మిగతా సమయంలో ఏపీ ప్రజలకు అందు బాటులో ఉండేలా.. ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి విజయవాడలోనే ఉండేందుకు సిద్దమయ్యాడు. ఇటీవల విడుదలైన బ్రో సినిమా తర్వాత.. పవన్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైద్రాబాద్ లో ఉంటూ.. ఏపీలో వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు గుప్పుమనడంతో.. పవన్ కళ్యాణ్ తన నివాసాన్ని మంగళగిరికి మార్చాడు. మంగళగిరి పార్టీ కార్యాలయంలోనే నివాసం ఏర్పాటు చేసుకుని.. అక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు. ప్రస్తుతం తన భార్యాపిల్లలు, విదేశాల్లో ఉన్నారు. మరోవైపు? మంగళగిరి పార్టీ కార్యాలయం ప్రాంగణంలోనే 5 అంతస్తుల నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. ఆ బిల్డింగ్ ను పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఉపయోగించాలని భావిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలోనే పవన్ కళ్యాణ్ తన ఇంటిని మార్చుకుని.. అక్కడే ఉంటూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

# పొత్తులపై సందేహాలు...

విజయవాడ, ఆగస్టు 7,టీడీపీ, జనసేన పొత్తు లాంఛనమేనని కాసేపు అంటారు. పవన్? వ్యాఖ్యలు కొద్దిసేపు పొత్తును చిత్తు చేసేట్లుంటాయి. కింది స్థాయి కార్యకర్తలు కలిసి పోతున్నట్లు చెప్పుకుంటారు. మరికొన్ని చోట్ల పరస్పరం కత్తులు దూసుకుంటుంటారు. ఈ రెండు పార్టీల మధ్యలో బీజేపీ పెద్దన్న పాత్ర పోషిస్తోంది. టీడీపీతో కలిసేది లేదని బీజేపీ నేతలు చెబుతుంటారు. మరోవైపు చంద్రబాబు, పవన్? ఎవరి పాటికి వాళ్లు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని ఆశావహులకు పొత్తు ఉంటుందో లేదో అర్థంగాక తలలు పట్టుకుంటున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి నియోజకవర్గ స్థాయి నేతలదాకా పొత్తు అర్థంగాని బ్రహ్మ పదార్థంలా మారింది. ఈ దోబూచులాట ఇంకెన్నాళ్లంటూ ఇరు పార్టీల శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో పొత్తుల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. వారాహి యాత్రకు ముందు ఒకట్రెండు సార్లు పవన్?తో కలిసి చర్చించారు. ఉమ్మడి కార్యాచరణతో పనిచేస్తే కింది స్థాయిలో కార్యకర్తలు కలిసేందుకు మార్గం సుగమం అవుతుందని భావించారు. అందుకు అనుగుణంగానే పవన్? కూడా టీడీపీతో పొత్తు అనివార్యమనే సంకేతాలు ఇచ్చారు. సొంతంగా పోటీ చేసి పార్టీ భవిష్యత్తును త్యాగం చేయలేనని చెప్పుకొచ్చారు. అవసరమైతే బీజేపీతో కటీఫ్? చెప్పేస్తాననేదాకా వెళ్లారు. ఆ తర్వాత పవన్? ప్రధాని మోడీని కలిశారు. అప్పటికీ ఆయన నిర్ణయాల్లో మార్పు రాలేదు.వారాహి యాత్ర నుంచి జనసేనాని వైఖరిలో మార్పు కనిపించింది. పొత్తుల గురించి తానింకా ఆలోచించలేదని స్పష్టం చేశారు. కార్యకర్తలు తనను సీఎం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రెండు సార్లు సీఎంగా అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానన్నారు. బీజేపీ?జనసేన కూటమి సీఎం అభ్యర్థిగా పవన్?ను ప్రకటించడానికి కమలనాథులు అంగీకరించడం లేదు. దీంతో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని.. ఎవరికెన్ని సీట్లు వస్తాయో ఆ ప్రాతిపదికన సీఎం ఎవరనేది నిర్ణయిస్తామని పవన్? ప్రకటించారు. బీజేపీ?టీడీపీ మధ్య కూర్చొని చర్చించుకోవాల్సిన అంశాలున్నట్లు కూడా పవన్? వెల్లడించారు.ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్న చంద్రబాబు మాత్రం ఎక్కడా నోరు విప్పడం లేదు. బీజేపీ నిజంగా వైసీపీ సర్కారుపై పోరాడాలనుకుంటే చేతల్లో చూపించాలని ఒకే ఒక్కసారి బయటపడ్డారు. ఇప్పటికీ వైసీపీ సర్కారుకు బీజేపీ పెద్దలు వెన్నుదన్నుగానే నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్?ఆర్?బీఎంకు మించి అప్పులు చేసిందని పురందేశ్వరి ఆరోపిస్తుంటే.. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్? మాత్రం అబ్బే.. అంతగా అప్పులేమీ చేయలేదని వెనకేసుకొచ్చారు. టీడీపీకి బీజేపీతో కలవాలని ఉన్నా అటు నుంచి ఎలాంటి సంకేతాలు వెలువడడం లేదు. అసలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరిని నియమించింది టీడీపీని దెబ్బతీయడానికేనని తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు. జనసేన, బీజేపీతో పొత్తు పార్టీ భవిష్యత్తుకు ప్రమాదమని చంద్రబాబును హెచ్చరిస్తున్నారు.పొత్తుల విషయంలో పవన్?, బీజేపీ పెద్దలు ఆడుతున్న గందరగోళం గేమ్? వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందని విశ్వసనీయ సమాచారం. ఈ రెండు పార్టీలు పొత్తులో ఎక్కువ సీట్లు దక్కించుకోవడానికే మరింత అయోమయం సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఈలోగా ఈడీ, ఐటీ, సీబీఐలాంటి సంస్థలను ఉసిగొల్పి టీడీపీ ఆయువుపట్టు మీద దెబ్బకొట్టే యోచనలో ఉన్నట్లు వినికిడి. ఇలా టీడీపీని మరింత ఆందోళనలోకి నెట్టి పొత్తులను తెరమీదకు తేవాలని కాషాయ పెద్దల ప్లాన్? అయ్యుండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వ్యక్తిగత వాహనాలతో రవాణా

కర్నూలు, ఆగస్టు 7, పేరుకు అవి వ్యక్తిగత (కార్లు) వాహనాలు. కానీ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణికులను చేరవేస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా ఇలా ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే ప్రయాణికుల భద్రత గాలిలో దీపమేనంటున్నారు రవాణా శాఖ అధికారులు. వ్యక్తిగత వాహనాలకు పర్మిట్, ఫిట్‌నెస్ అవసరం లేదు. కానీ రవాణా వాహనాలకు ఈ రెండూ తప్పనిసరి. పర్మిట్, ట్యాక్స్‌లు కలిపి రూ.10 వేలు, ఫిట్‌నెస్ ఫీజు రూ.700 చొప్పున రవాణా శాఖకు చెల్లించాలి. ఒక్కో సీటుకు కొంత పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సీటింగ్ కెపాసిటీని బట్టి ఈ పన్ను మారుతుంది. ఇది ఒక వాహనానికి మూడు నెలలకు దాదాపు రూ.7 వేల వరకు ఉంటుంది. ఇక వ్యక్తిగత వాహనాలకు, రవాణా వాహనాలకు రెండింటికీ ఇన్సూరెన్స్ ఉండాలి. రవాణా వాహనాలకు తప్పనిసరిగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉండాలి. వ్యక్తిగత కార్లలో ప్రయాణికులను చేరవేస్తున్నట్లు రవాణా పోలీసు అధికారులకు ఫిర్యాదులు అందుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయికర్నూలు నగరం బళ్లారి చౌరస్తాను అడ్డాగా చేసుకుని వ్యక్తిగత వాహనాల్లో ప్రయాణికులను చేరవేస్తున్నారు. రోజుకు సుమారు 70 నుంచి 100 దాకా వ్యక్తిగత వాహనాల్లో కర్నూలు నుంచి హైదరాబాదు వరకు ప్రయాణికులను చేరవేస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించి సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా తిప్పుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాంతం నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటోంది. వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ట్యాక్సీల ముసుగులో రోడ్డుపైనే ప్రత్యేక స్టాండ్ ఏర్పాటు చేసి వాహనాలు పార్క్ చేస్తుండటంతో రాక పోకలు అంతరాయం కలుగుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వాదాయానికి భారీగా నష్టంకర్నూలు నగరం నుంచి హైదరాబాద్ వరకు వ్యక్తిగత వాహనాల్లో ప్రయాణికులను చేరవేస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఒక్కొక్క వాహనంలో ఐదు నుంచి పది మందిని తీసుకెళ్తున్నారు. ఆర్టీసీ బస్సులో ఒక్కొక్కరికి చార్జీ రూ.400 అవుతుంది. అయితే ప్రైవేటు వాహనదారులు రూ.350 నుంచి రూ.500 వరకు తీసుకుంటున్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో విపక్షాల నేతల అరెస్టు

చింతూరు అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తెలుగుదే శం,బిజెపి, సిపిఎం నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ చేసి చింతూరు పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చెయ్యడం పై నాయకులు మండిపడ్డారు కూనవరం మండలంలోని వరద ముంపు ప్రాంతాల్లో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ముందస్తుంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నాయకులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు, అర్ధరాత్రి సమయంలో అరెస్టులు చెయ్యడం పై నాయకులు మండి పడుతున్నారు ముఖ్యమంత్రి పోలవరం ముంపు మండలాలకు వచ్చినప్పుడు ఇక్కడి ప్రజల సమస్యలు చెప్పనివ్వకుండా ప్రజల గొంతు నొక్కలనుకోవడం సరైన పద్ధతి కాదు అని అన్నారు,

## పోలవరంలో హై అలర్ట్

ఏలూరు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా. చంద్ర బాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శన ఉత్కంఠ గా మారింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై జయబేరి కార్యక్రమం లో బాగంగా చంద్రబాబు ఈ రోజు పోలవరం చేరుకుంటారు ముందుగా 12 గంటలకు పట్టిసీమ లోని యామిని గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొని పోలవరం ప్రాజెక్ట్ కు చేరుకున్ఆనరు. చంద్రబాబు తో పాటు 14 మందిని మాత్రమే ఇరిగేషన్ అధికారులు అనుమతినిచ్చారు .దీనితో టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇటీవల పుంగనూరు లో జరిగిన విధ్వంసం సంఘటన నేపథ్యం లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

## దోపిడి దొంగల ముఠా అరెస్టు

అంబేద్కర్ కోనసీమ: కిడ్నాప్, దోపిడీ ముఠా అరెస్ట్ పై ఎస్పీ ఎస్. శ్రీధర్ మీడియా సమావేశంనిర్వహించారు. రివాల్వర్, కత్తులతో బెదిరించి కిడ్నాప్ లు, దోపిడీ లకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల అంతర్ జిల్లా దొంగలు ముఠా ను ముమ్మిడివరం పోలీసులు అరెస్టు చేసారు నిందితుల వద్ద నుండి 14 లక్షల రూపాయల విలువైన 255 గ్రాముల బంగారు గొలుసులు, లక్షా 20 వేల నగదు , రెండు రివాల్వర్లు, 46 బుల్లెట్లు, నాలుగు కత్తులు, ప్లాస్టర్ టేప్ , స్విఫ్ట్ డిజైర్ కారు, మూడు మోటారు సైకిళ్ళు, ఏడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## టీటీడీకి రూ.5.11 కోట్లు విరాళం

తిరుమల, ఆగస్టు 07 చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్ రెడ్డి నేతృత్వంలో తొమ్మిది మంది దాతలు కలిసి టీటీడీకి రూ.5.11 కోట్లు విరాళం అందించారు. దాతలు ఈ మొత్తానికి సంబంధించిన డీడీని సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి అందజేశారు. చెన్నై టి.నగర్‌లోని వెంకటనారాయణ రోడ్‌లో ప్రస్తుతం ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు ఈ మొత్తాన్ని అందించారు. ఈ ఆలయానికి ఆనుకుని ఉన్న రూ.35 కోట్ల విలువైన 5.5 గ్రౌండ్ల స్థలాన్ని చెన్నై స్థానిక సలహామండలి గుర్తించింది. ఈ స్థలం కొనుగోలుకు గతంలో కొంతమంది దాతలు 8,15,15,002 రూపాయలను విరాళంగా అందించారు.

## టమాటాలకు దొంగల బెడద

కడప, ఆగస్టు 7, టమాటా ధరలు తగ్గేదే లేదంటున్నాయి. రూ.50 నుంచి రూ.100కు.. రూ.100 నుంచి రూ.150కు.. అలా మెల్లిగా రూ.200 దాటేసింది. సామాన్యుడు టమాటా పేరు ఎత్తితేనే భయపడాల్సిన పరిస్థితి.. అయితే రైతులకు మాత్రం భారీగా లాభాలు తెచ్చిపెడుతోంది టమాటా. రూ.కోట్లలో ఆదాయం వచ్చిందని సంబరపడుతున్న రైతులకు ఇప్పుడు పెద్ద కష్టమే వచ్చి పడింది. కొద్దిరోజులుగా దొంగల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఏకంగా టమాటా తోటల్లోకి చొరబడి పంటను ఎత్తుకెళ్తున్నారు. కష్టపడి పంట సాగు చేస్తే దొంగల పాలయ్యిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టమాటా పంటను ఎక్కువగా చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ధరలు కూడా పెరగడంతో చాలామంది తోటలకు వెళ్లి టమాటాలను ఎత్తుకెళుతున్నారు. టమాటాల కోసం వచ్చిన వాళ్లు కూడా రాత్రి సమయాల్లో రావడంతో దొంగలను గుర్తించడం కష్టంగా మారిందంటున్నారు రైతులు. అప్పులు చేసి పండించిన పంట దొంగల పాలవుతున్నాయని.. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో దొంగలు తోటల్లో టమాటాలను ఎత్తుకెళుతున్నారు. దాదాపు టన్ను వరకు టమాటలను అపహరించినట్లు రైతులు చెబుతున్నారు.రెండు రోజుల క్రితం కనగానపల్లి మండలంలో ఓ రైతు తోటలో కోతకొచ్చిన తొలి పంటను దొంగలు ఎత్తుకెళ్లారు. తోటల్లో కోతలు చేసి విక్రయిద్దామనుకున్న సమయంలో చోరీ జరగడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు పగటి సమయంలో తోటల్ని గమనిస్తున్నారు. రాత్రి సమయంలో వెళ్లి తోటల్లో చొరబడి టమాటాలను ఎత్తుకెళ్లారు. కొన్ని తోటల్లో టమాటాలు పక్వానికి రాలేదని రైతులు కాపలాగా వెళ్లడం లేదు.. దొంగలు ఆ పచ్చి టమాటాలను కూడా వదలడం లేదు.ఇటీవల అన్నమయ్య జిల్లాలో ఓ టమాటా రైతును గుర్తు తెలియని వ్యక్తులు కొట్టి చంపారు. టమాటాలు అమ్మిన డబ్బులు ఉంటాయనే ఉద్దేశంతోనే దాడి చేసి హతమార్చారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరగడంతో ఒంటరిగా పొలం వెళ్లేందుకు భయపడుతున్నారు అన్నదాతలు. ఓ వైపు టమాటాలతో లాభాలు వస్తున్నాయనే ఆనందం ఉంటే.. మరోవైపు దొంగల బెడదతో భయపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

## సత్తెనపల్లిలో కోడెల వర్సెస్ కన్నా





గుంటూరు, ఆగస్టు 7, 'పార్టీని కంటికి రెప్పలా కాపాడిన లీడర్ కొడుకుని.. నన్నే అవమానిస్తారా' అంటూ కోడెల వారసుడు కన్నెర్ర చేస్తున్నారు. సీనియర్ లీడర్‌కి సత్తెనపల్లి బాధ్యతలిచ్చిన టీడీపీకి ఈ సంక్షోభం పెద్ద తల నొప్పిగా మారింది. కోడెల శివరాంకి చెక్ పెట్టేందుకు కొందరికి నోటీసులిచ్చినా.. సత్తెనపల్లి టీడీపీలో ఇప్పట్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కనిపించడం లేదు. కోడెల మరణం తర్వాత దారితెన్ను లేకుండా ఉన్న పార్టీని ఏకం చేసి విజయం దిశగా నడిపించేందుకు కన్నా లక్ష్మీనారాయణకు ఇంచార్జ్ బాధ్యతలిచ్చింది టీడీపీ నాయకత్వం. అయితే కన్నా నాయకత్వాన్ని బాహాటంగానే వ్యతిరేకించి కలకలం రేపారు కోడెల శివరాం. ఒక వైపు కన్నా లక్ష్మీ నారాయణ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూనే మరో వైపు పార్టీ అధినేతను ప్రశ్నిస్తున్నారు.టీడీపీలో కోడెల పేరు లేకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారంటూ శివరాం ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. అక్కడితోనే ఆగలేదు కోడెల శివరాం. కన్నాకు వ్యతిరేకంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ కోడెల పేరుతో పల్లె నిద్ర, కార్యకర్తల పరామర్శలు చేస్తున్నారు. దీంతో సత్తెనపల్లి టీడీపీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. నాలుగు రోజుల్లో నారా లోకేష్ పాదయాత్ర సత్తెనపల్లి నియోకవర్గంలోకి రానుంది. ఈ లోపే పార్టీలో పరిస్థితిని చక్క దిద్దాలని అధిష్ఠానం భావిస్తోందట. అందుకే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని.. కన్నాకు సహకరించని పదహారు మంది టీడీపీ నేతలకు నోటీసులు కూడా ఇచ్చారు. దీనిపై కోడెల శివరాం మండి పడుతున్నారు. పార్టీ అభివృద్ధికి కష్టపడ్డ వారికి నోటీసులు ఇవ్వడం ఏమిటి అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇలా ధిక్కార స్వరం వినిపించటంతో కోడెల శివరాంని టార్గెట్ చేసుకునే.. ఆయన మద్దతుదారులకు నోటీసులు ఇచ్చినట్లు ప్రచారం కూడా జరుగుతోంది. మొదట కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులను దారిలోకి తెచ్చుకునేందుకే పార్టీ నాయకత్వం ప్రయత్నిస్తోందని అంటున్నారు. ఆ తర్వాత కోడెల శివరాం మాట వినకుంటే వేటు వేస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇంతదూరమొచ్చాక తగ్గేదే లేదంటున్నారు కోడెల శివరాం. మరోవైపు లోకేష్ పాదయాత్ర సమయంలో ఎలాంటి పరిస్థితులుంటాయోనన్న చర్చ సత్తెనపల్లి నియోజకవర్గంలో నడుస్తోంది. కన్నా లక్ష్మీనారాయణ ఇప్పటికే పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కోడెల శివరాం కూడా లోకేష్ పాదయాత్రలో పాల్గొంటానని చెబుతున్నారు. దీంతో ఈ వివాదాలకు పార్టీ ఎలా తెరదించుతుందో సత్తెనపల్లి తమ్ముళ్లకు అంత పట్టటం లేదు

## ఈనెల 9న జరిగే కార్మిక సంఘాల దేశవ్యాప్త మహా పడావో ను జయప్రదం కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు భారీ మానవహారం చేపట్టిన ఏఐటీయూసీ నేతలు. ఏఐటీయూసీ









కర్నూలు, ఆగష్టు 7 విభారె న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై క్విట్ ఇండియా పోరాట స్ఫూర్తితో ఆగస్టు 9వ తారీఖున జరిగే విజయవాడలో మహా పడావోను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున మానవహారం నిర్వహించారు ఈ సోమవారం జరిగిన కార్యక్రమానికి ఏఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా.. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ... ఆగస్టు 9న విజయవాడలో జరిగే కార్మిక శ్రామిక మహాగర్జన/ మహా పడావో/లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని దేశాన్ని మొత్తం బడా కార్పొరేట్లకు అంబానీ ఆదానికి అప్పజెప్పితో దేశంలో మతాల మధ్యన కులాల మధ్యన చిచ్చు పెడుతూ ఈ దేశాన్ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల పైన క్రిస్టియన్ల పైన గిరిజనుల పైన రోజురోజుకు దేశంలో దాడులు జరుగుతున్న బిజెపి ప్రభుత్వం చూస్తూ ఉన్నదన్నారు. హిందుత్వ భావజాలంతో ఆవైపు ప్రయాణం చేస్తుందని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో పోరాటాల ద్వారా సాధించు కున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు విమర్శించారు. ఈరోజు దేశంలో మణిపూర్ రాష్ట్రంలో కొన్ని కుకీ–మెయిన్ తెగలకు మధ్య చిచ్చుపెట్టి ఆర్ఎస్ఎస్ బిజెపి మణిపూర్ రాష్ట్రంలో మహిళల ను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన హోం మినిస్టర్ అమిత్ షా మోడీ స్పందించకపోవడం చాలా చిగ్గుచేటని వారు విమర్శించారు. అందుకే దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఈ దేశాన్ని రక్షించాలి – సేవ్ పబ్లిక్ సెక్టార్ కాపాడాలని విజయవాడలో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. అందుకే జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, హోటల్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తం, రంగనాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాము, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జయరామిరెడ్డి, ఈబీసీఎల్ కార్మిక నేత బతకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి సి రహమాన్,నల్లన్న, ఎరిమియా, రేణుక, కృష్ణ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, హనుమన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్పందనకు 110 ఫిర్యాదులు ....



### జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి.

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు,అత్తరింటి వేదింపులు మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులలో కొన్ని........ నా చినీపండ్లతోట పక్కన కంకర క్రషర్ మిషన్ ఉండడం వలన మిషన్ నుంచి వచ్చే దుమ్ముదులి నా పంట పైన పడి నాకు నష్టం వాటిల్లుతుందని నేను వారికి చెప్పగా వారు కొంత నష్టపరిహారం ఇస్తాననిచెప్పి ఇప్పుడు నష్టం పరిహారం ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకోపో అని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చెయ్యండి అని పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన టి. శివరామిరెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.నేను గుల్లదుర్తి గ్రామానికి చెందిన ఎస్. రఘునాథ్ రెడ్డికి నాలుగు లక్షలు విలువచేసే లారీ టైర్లు ఇచ్చాను. అతను పది రోజులకు డబ్బులు ఇస్తానని చెక్ ఇచ్చినాడు. కానీ చెక్ ఇచ్చిన అకౌంట్ లో డబ్బులు లేవు. ఇంతవరకు అతను డబ్బులు ఇవ్వలేదు నాకు న్యాయం చేయండి అని కొప్పుల.వెంకట శివారెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.. నాకు అల్వకొండ గ్రామపంచాయతీలో సొంత ఇల్లు ఉంది. నా ఇంటి పైన నేను మరొక రూమ్ వేసుకుంటుండగా గ్రామంలోని కొందరు వ్యక్తులు అడ్డు తగులుతున్నారు. నాకు న్యాయం చేయండి అని అల్వకొండ గ్రామానికి చెందిన హుస్సేన్ బి ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.. నాకు శిరివెళ్ల గ్రామానికి చెందిన యు.బాల మద్దిలేటి తో 2001 లో వివాహం జరిగింది. నా కట్నం కింద మా నాన్న గారు ఒక ఇంటిని ఇద్దరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించినారు.కొన్ని కారణాలవల్ల కోర్టు నుండి విడాకులు తీసుకోవడం జరిగింది.ఇప్పుడు నా కూతురు పెళ్లి నిమితం ఆ ఇంటిని ఇవ్వమని అడుగగా నా భర్త ,అత్త మామ లు ఇవ్వకుండా గొడవ చేస్తున్నారని నాకు న్యాయం చేయండి అని శిరివెళ్ల గ్రామానికి చెందిన యు.అపర్ణ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఉ. వెంకట రాముడు గారు, స్పెషల్ బ్రాంచ్ ఆూఖ జె.వి సంతోష్ గారు, తాలూకా జఖూ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు గారు, స్పెషల్ బ్రాంచ్ రాఎ సూర్య మౌళి గారు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడి) పాలకమండలి లో గిరిజనులకు స్థానం కల్పించాలి

### ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) డిమాండ్



కర్నూలు, ఆగష్టు 7 విభారె న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం( టీటీడి) పాలకమండలి లో గిరిజనుల కు అవకాశం కల్పించాలని టీ ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాతూ స్వాతంత్ర ము సిద్దించి 75 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు లో గిరిజనులకు నేటికి స్తానం కల్పించకుండా ఉండకపోవడం సిగ్గు చేటు అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 50 % నామినేటెడ్ పదవువుల్లో బడుగు వర్గాలకు పదవులు ఇస్తామని టీటీడీ పాలకమండలి లో స్థానం కల్పించలేదు, అంటే గిరిజనులు టీటీడీ పాలకమండలి లో అంటరానివారుగా చూస్తున్నారు. భవిష్యత్తు లో జరగబోయే టీటీడీ పాలకమండలి లో గిరిజనులకు అవకాశం కల్పించకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్ ,నాయకులు గౌతమ్ నాయక్,విజయ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలకమండలి సమావేశం

తిరుమల, ఆగస్టు 07టీటీడీ పాలక మండలి ఛైర్మన్‌గా నియమితులపై భూమన కరుణాకర్ రెడ్డి సోమవారం శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ నూతన ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డిని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం మొదటి సారి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఆశీర్వాదం పొందారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో

వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ వెలుపల భూమనకు భక్తులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. రెండో సారి టీటీడీ ఛైర్మన్‌గా నియమితులు కావడం శ్రీవారి ఆశీర్వాద బలమన్నారు. ఈ నెల 8వ తేదీ వైవీ సుబ్బారెడ్డి పాలకమండలి గడువు ముగియనుంది. 10వ తేదీ టీటీడీ నూతన పాలక మండలి ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అంతకు ముందు ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని నూతన పాలక మండలి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగే పాలకమండలి సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుడిగా పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలోని చివరి పాలకమండలి సమావేశం సోమవారం ప్రారంభమైంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన ప్రారంభంమైన పాలక మండలి సమావేశంలో పాలకమండలి సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి.



### ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలి, రాజకీయ వేధింపులు ఆపాలి.
### సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆశా కార్యకర్తలకు కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి
### ఏఐటియుసి డిమాండ్.

కర్నూలు, ఆగష్టు 7 విభారె న్యూస్ :ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. నరసరావు, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి జి. చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం (ఏఐటీయూసీ) అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలని కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. నరసరావు, ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలని, ఆశ వర్కర్లకు టు జి మొబైల్ ఇచ్చి పని చేయని సెల్లులలో పని చేయాలని, దానిలో 14 రకాల యాప్లతో పనిచేయాలని, సచివాలయాలలో ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, రిజిస్టర్లో ప్రతిరోజు సంతకాలు చేయాలని మరియు మొబైల్ రీఛార్జిలు వాళ్ళ సొంత ఖర్చులతో వేయించుకుని పని చేయించాలని పనిచేయని యెడల అధికారులు ఒత్తిడి గురిచేసి వారిని తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇస్తూ, ఉచిత ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసి, టీబి, అలవెన్సులు వాటి బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులను ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. అదనపు పనికి టి ఏ లు చెల్లించాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశ పోస్టులను భర్తీ చేయాలన్నారు. క్యాజువల్ లీవ్ లో వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న వేతనం 10,000 రూపాయలు ఒకేసారి ఆశాల ఖాతాలో జమ చేయాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రాష్ట్రంలో కరోనాతో మరణించిన ఆశ వర్కర్లకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. అలాగే ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేపిస్తూ వారిని పని ఒత్తిడికి గురి చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారి యొక్క డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నేతలు విజయలక్ష్మి,పద్మావతి, అరుణమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం ఈనెల 16న పెద్ద ఎత్తున ఆందోళనసీపీఐ జిల్లా నాయకులు




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ :-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తారీఖున ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ సుబ్బరాయుడు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నాడు సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఎం హబీబ్ బేగ్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం నకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేకమంది ఇల్లు లేని పేదలు ఉన్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందన్నారు. నంద్యాలలో కుందూ నది ప్రక్కన జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి ఇంతవరకు మొదలు పెట్టలేదని విమర్శించారు. ఆ ప్రాంతమంతా వర్షపు నీరుతో మునిగిపోయిందన్నారు. అధికార పార్టీ నాయకులు పట్టణ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఇంటి స్థలాలు ఇచ్చే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ నెల 16న సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శులు సహాయ కార్యదర్శి డబ్బు ఖలీల్.మాలి.హుస్సేన్సా .సాలమద్దిలేటి.మద్దయ్య. కరిముల్లా.పీఎం రమేష్.కులాయి.సుబ్బరాయుడు .కలాం .భాష . సిద్దిక్ . మా భాష తదితరులు పాల్గొన్నారు.

## వీ ఆర్ ఏ లకు ముఖ్యమంత్రి ఇచ్చినహామీలను అమలు చేయాలి

### సీఐటీయూ నాయకుల డిమాండ్.

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ :- రాష్ట్ర ముఖ్యమంత్రి వీ ఆర్ ఏ (తలారి) లకూ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎపి గ్రామరెవెన్యూ సయాకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపట్టారు. వీఆర్ ఏ సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్ అధ్యక్ష తనజరిగిన నిరాహార దీక్షలను సీఐటీయూ జిల్లా కారయదర్శి వి. బాలవేంకట్ ప్రారంభించారు. అనంతరము సీఐటీయూ జల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి భూపాల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధానమైన డిమాండ్స్ అయినా పే స్కేల్ అమలు చేయాలని, నామినేలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా ఉంచాలని, అర్హత కలిగిన వారికి వీఆర్వోలుగా, అటెండర్, వాచ్ మేన్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిఏ రికవరీ వెంటనే నిలుపుదల చేయాలని డి ఏ తో కూడిన వేతనం వెంటనే



అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాల నుంచి అనేక రూపాల్లో ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకుపోయిన సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అందుకోసమే సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు అందరూ నిరాహారదీక్షలు చేపట్టారు , కాబట్టి వెంటనే సమస్య పరిష్కరించకపోతే చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడానికి కూడా వెనకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు మహేష్ పాములపాడు మండల అధ్యక్షుడు పరమేశు బేతంచెర్ల అధ్యక్షుడు ఎస్కే భాష ఆత్మకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు కొత్తపల్లి మండల అధ్యక్షుడు సలాం నందికొట్కూరు మండల అధ్యక్షుడు మహేశ్వరుడు శివన్న మిడుతూరు మండలం రమణ శీను లతోపాటు జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ పట్టాభిషేకం రోజు

### విగ్రహానికి పూల మాలలు వేసిన బలిజ సంఘీయులు

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 07 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో సోమవారం నాడు బలిజ సంఘం నాయకులు నల్లగట్ల అనుముల బాలుడు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి. మరియు గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రభోజ శ్రీ కృష్ణదేవరాయల కాలంలో రత్నాలను రాశులుగా పోసి అమ్మినారు . దేశ భాషలందు తెలుగు లెస్స అని నినదించిన మహారాజు, నేడు దక్షిణ భారత చక్రవర్తులలో అగ్ర గన్యుడు శ్రీ కృష్ణదేవరాయల వారి పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా ఆళ్ళగడ్డ టౌన్ లో గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మరియు గాంధీ మహాత్మునికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందని తెలిపారు . రాయల వారి వారి సేవలను గుర్తు చేసుకుంటూ, రాయలవారి స్ఫూర్తితో నేటి యువత , బలిజ సంఘీయులు ఐకమత్యంతో కలిసికట్టుగా రాయలసీమలో కూడా రాజకీయంగా ఎదగాలని రాబోయే రోజుల్లో రాయలసీమలో బలిజలకు పట్టాభిషేకం జరగాలని బలిజ సంఘీయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు డాక్టర్ ఎం వి ప్రసాద్, సిద్ధి సత్యం, రాందాస్, ఆకుల వెంకటసుబ్బయ్య, అర్జీ గారి నరసింహుడు, కోరే సంజీవరాయుడు, గుత్తి నరసింహుడు, మైలేరి మల్లయ్య, అర్జీ గారి శీను, నీలి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి శ్రీధర్, వరద ప్రసాద్, మంగమ్మగారి ప్రసాద్, ఈశ్వరయ్య, కందుకూరు వీరయ్య, గూబగుండం ఆంజనేయులు, లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190